www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 14 నవంబర్ 2024
5

13 మంది విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి -మామిడికుదురు

పెదపట్నంలంక జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో ఐదు నుంచి పదవ తరగతి వరకు 2023–2024 వార్షిక పరీక్షలలో ప్రతిభ కనబరిచిన 13 మంది విద్యార్థులకు రూ.24వేలు నగదు పొత్సాహకాలను శరత్ చంద్ర ఫౌండేషన్ సిఇఒ కొమ్ముల రాణి బుధవారం అందజేశారు 2024 మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో మండల స్థాయి లో ప్రథమ స్థానంలో నిలిచిన గిడుగు శ్రీరామ దుర్గ ను ప్రత్యేకంగా అభినందించారు హెచ్‌ఎం కొండేపూడి హరనాథ్ దాతకు జ్ఞాపిక అందజేసి ప్రశంసించారు ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నగదు ప్రోత్సాహకాలు అందజేస్తున్న సిఇఒ రాణి

రైతులను వణికిస్తున్న వాతావ'రణం'

- రైతుల గుండెల్లో 'అల్పపీడనం' గుబులు
- ఖరీఫ్ చివరి వరకూ గండమే
- వరి పంటకు నష్టం తప్పదని రైతుల ఆందోళన

నైరుతీ బంగాళాఖాతంలోని ఏర్పడిన అల్పపీడనం రైతులను బెంబేలెత్తిస్తోంది. మూడు రోజుల నుంచి వాతావరణంలో మార్పులు రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కోత దశలో వరి పంటకు ముంపు నష్టం వాపోతున్నారు. జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్‌లో కోనసీమలో 1,69,000 ఎకరాల్లో సార్వా సాగు చేస్తున్నారు.

ప్రజాశక్తి - రాజోలు,రామచంద్రపురం, కపిలేశ్వరపురం

జిల్లాలో 1.53 లక్షల ఎకరాల్లో వరి సాగు చేపట్టగా.. రామచంద్రపురం డివిజన్‌లోని రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల్లో వరికోతలు ప్రారంభమయ్యాయి. అమలాపురం డివిజన్‌లో అక్కడక్కడ స్వల్పంగా రైతులు వరి కోతలు పూర్తి చేసి మాసూళ్ళ చేపడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 12 వేల ఎకరాల్లో మాత్రమే మాసూళ్ళ పూర్తికాగా.. కొన్ని చోట్ల పంట పనల మీద ఉంది. పంటచేతికొచ్చే దశలో వాతావరణం మేఘావతం కావడంతో రైతులు హడావుడిగా కట్టేతకట్టి గట్టుమీదకు తెస్తున్నారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులు కోతలు నిలుపుదల చేశారు. ఖరీఫ్ సీజన్‌లో ఎక్కువగా రైతులు ముంపును తట్టుకునే స్వర్ణ రకం (ఎంటియు 7029)ను సాగు చేయడం ఆనవాయితీ. సుమారు 50 శాతానికి పైగా స్వర్ణ రకం వరి వంగడాన్నే పెట్టారు. కోతకు వచ్చిన వరిచేలు ప్రస్తుతం వీస్తున్న గాలులకు పూర్తిగా నేలమట్టమవుతున్నాయి. బలమైన గాలుల కారణంగా నేలవాలిన వరిచేలు కోతలు కోయడానికి, కట్టేతకు ఎకరాకు మరో అయిదుగురు కూలీలు అదనంగా కావాల్సి రావడంతో.. మాసూళ్లకు తమపై మరింత భారం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అన్నదాతలకు అనేక ఇబ్బందులు

ఈ ఖరీఫ్ సీజన్‌లో అన్నదాతలు ఎదుర్కొన్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఈ సీజన్‌లో వేసే వంగడాలకు వర్షం.. శీతల వాతావరణం ఉండాలి. అయితే వరినాట్లు వేసిన తర్వాత ఆగస్టు నుంచి నవంబరు వరకు వర్షాభావ పరిస్థితులు ఎదురయ్యాయి. ఏదోలా పెట్టుబడులు పెట్టి పంటను కాపాడుకుంటే.. ప్రస్తుతం చేతికొచ్చే సమయానికి వర్షాలు కురిసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఎర్రపోతవరం నుంచి శివల మెయిన్‌రోడ్డుపై ఉన్న ధాన్యం రాశులపై కప్పిన బరకాలు, (ఇన్‌సెట్)లో రాజోలు మండలం శివకోడులో వరిచేలు

ఆక్వాకూ గండమే

జిల్లాలో దాదాపు అధికారికంగా, అనాధికారికంగా సుమారు 35 వేల ఎకరాల్లో రొయ్యల సాగు అవుతోంది. లేకపోవటంతో ఆక్వా రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. ఇలాంటి తరుణంలో తుపాను సంభవిస్తుందని వాతావరణ హెచ్చరికలతో ఆక్వా రైతుల గుండెల్లో రైళ్ళు పెరిగెడుతున్నాయి. ఆక్వా రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచనలు చేస్తున్నారు.

1.60 లక్షల ఎకరాల్లో వరి సాగు

జిల్లాలో 1.69 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ వరి సాగు చేపట్టారు. వర్షాలు, వరదలకు నీట మునిగి నష్టం వాటిల్లగా.. 1.60 లక్షల ఎకరాల్లో వరి సాగు మిగిలింది. రామచంద్రపురం డివిజన్లో రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల్లో వరికోతలు ప్రారంభమయ్యాయి. అమలాపురం డివిజన్లో అక్కడక్కడా స్వల్పంగా రైతులు వరి చేలు నూర్పిడి చేస్తున్నారు పంట చేతికొచ్చిన దశలో వాతావరణం మేఘావతం కావడంతో రైతులు హడావిడిగా పంటను గట్టుమీదకు తెస్తున్నారు.

నిలిచి పోయిన వరి కోతలు

ముమ్మరంగా కొనసాగుతున్న వరి కోత పనులు అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు ఎక్కడికి అక్కడ నిలిచిపోయాయి. వర్షాలకు హార్వెస్టర్లతో కొనసాగుతున్న వరి కోతలను రైతులు నిలిపివేశారు. మరోవైపు ఆరబెట్టుకున్న ధాన్యాన్ని మెయిన్ రోడ్ లో వెంబడి రైతన్నలు బరకాలు కప్పి దాచి ఉంచారు.

ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న రైతులు

తుఫాను కారణంగా మంగళవారం, బుధవారం, కురిసిన అకాల వర్షానికి అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. కపిలేశ్వరపురం మండలంలోని గ్రామాల పరిధిలో వరిసాగు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ సమయములో వర్షం కారణంగా వరి చేలల్లోకి నీరు చేరి చేలల్లో, రోడ్ల పక్కన వేసిన ధాన్యం తడిసి ముద్దయింది . కొన్ని చోట్ల ధాన్యాన్ని బలకాలువేచి కప్పుకున్నారు . మధ్యాహ్నం వర్షం తగ్గడంతో ధాన్యాన్ని సంచుల్లో నింపి ట్రాక్టర్ల పై సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. చేతికి అంది వచ్చిన పంట నష్టానికి గురవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు .

పంట చేతికి వచ్చే వరకూ గండమే

బంగాళాఖాతంలోని అల్పపీడన ప్రభావం ఎక్కువగా ఉంటే పండిన వరిపైరు నేలపై పడిపోతుంది. పంట చేతికి వచ్చేవరకు గండంగానే ఉంటుంది. తురుచూ ప్రకృతి వైపరీత్యాల నుంచి బయట పడేలా ముందుస్తుగానే కాలువల్లో సాగునీరు విడుదల చేస్తే రైతుకు బాగుంటుంది.

- బుంగ సత్యనారాయణ,కౌలు రైతు, బి.సావరం

టేకిలో ధాన్యాన్ని సంచుల్లో కట్టి ట్రాక్టర్ పై తరలిస్తున్న రైతులు

నవంబర్ అంటే భయమే

ఏటా నవంబర్ నెల వచ్చిందంటే రైతులకు భయమే. దీపావళి అమా వాస్య పోయే వరకూ వరికోతల కోసం చూస్తాం. గత నెల్లో తుపాను గండం తప్పిందని సంతోషించాం. పంట మరో 14రోజుల్లో చేతికి వస్తున్న తరుణ ంలో మళ్లీ తుపాను హెచ్చరికలతో భయమేస్తోంది.

- కోన సత్యనారాయణ, కౌలు రైతు,శివకోడు

ఎంఎల్‌సి ఎన్నికల్లో గోపి మూర్తిని గెలిపించాలి

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ

ప్రజాశక్తి - రావులపాలెం

తూర్పు, పశ్చిమ ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో పిడిఎఫ్ ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి గా పోటీ చేస్తున్న బొర్రా గోపి మూర్తిని ప్రథమ ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని రాష్ట్ర సిఐటియు ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ కోరారు. స్థానిక ఎలిమెంటరీ స్కూల్లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సుబ్బరావమ్మ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న శాసనమండలి ఉప ఎన్నికల్లో అర్హులు, సమర్థులను ఎన్నికోవడం ద్వారా సమస్యలు పట్ల శాసన మండలి లో ప్రశ్నిస్తారని అటువంటి పోరాట పటిమ గల వ్యక్తి బొర్రా గోపి మూర్తి అని అన్నారు. రాజకీయ పార్టీల బలపర్చిన వ్యక్తులు వారి స్వలబ్ధి కోరుకుంటారు తప్ప మన సమస్యల పరిష్కారానికి కృషి చేసిన దాఖలాలు లేవన్నారు. మన తరపున ఎన్నికల్లో గెలిచిన వారు మాత్రమే మన హక్కుల కోసం శాసన మండలి లో గళమెత్తి పోరాటం చేసి సాధించుకున్న దాఖలాలు ఉన్నాయన్నారు. మనందరం బలపరిచిన అభ్యర్థి గోపి మూర్తికి ఓట్లు వేసి శాసన మండలికి పంపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో స్త్రీ శిశు సంక్షేమ శాఖకు అత్యల్ప నిధులు కేటాయించారని, కేటాయించిన నిధులు ఎంతమాత్రం సరిపోవన్నారు. అలాగే అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్నోసార్లు విన్నవించుకున్నా వారి నుంచి ఎటువంటి స్పందన రాలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేని పక్షంలో మరొకసారి పెద్దఎత్తున ధర్నా చేపడతామన్నారు. తక్షణం మినీ అంగన్‌వాడీలను మెయిన్ అంగన్‌వాడీలు చేయాలని, యాప్‌లు అన్నీ కలిసి ఒకే యాప్ చేయాలని, ప్రీ స్కూల్ బలోపేతానికి ప్రభుత్వం అందించే అమ్మకు వందనం, యూనిఫామ్, సొంతభవనాలు వంటి ప్రయోజనాలు సమకూర్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. గురువారం జిల్లాలోని ఎంఎల్‌ఎలకు అంగన్ వాడీల సమస్యలపై వినతిపత్రం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు, అంగన్‌వాడీ, ఆశా, మిడ్ డే మీల్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ

నష్ట పరిహారం ఇవ్వాలని బాధితుల డిమాండ్

ప్రజాశక్తి - అంబాజీపేట

పసుపల్లి రోడ్డు విస్తరణలో తొలగించిన కొబ్బరి చెట్లకు అధికారులు, ఎంఎల్ఎ నష్టపరిహారం కేటాయించి న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేశారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కై కొబ్బరి చెట్ల తొలగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గత ఐదు దశాబ్దాల నుంచి కొబ్బరి చెట్లు ఆదాయమే జీవనాధారం కల్పిస్తుందన్నారు. అటువంటి వాటిని తొలగించడంతో బతుకు తెరువు పోయిందని స్థానిక వద్ధురాలు కోట శేషమ్మ కన్నీరుతో విలపించారు. సానబోయిన సత్యనారాయణకు 25, శ్రీరాములుకు 10 చెట్లు, గంటి సోమన్న,నాగన్నలకు చెందిన 15 చెట్లను ఇష్టారాజ్యంగా నరికి వేశారనిఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 560 చెట్లు తొలగించినట్లు బాధితులు తెలిపారు. దీనిపై ఆర్అండ్‌బి డిఇని ఒక మీడియా ప్రతినిధి వివరణ కోరగా వారికి ఎటువంటి నోటీసు ఇవ్వలేదని,అక్కడ కొందరు వారు తొలగించమంటేనే తొలగించామని కొందరు తొలగించడం కుదరదని చెప్పడంతో వారి చెట్లు తొలగించలేదనివివరణ ఇచ్చారు.

పసుపల్లిలో రోడ్డు విస్తరణలో తొలగించిన కొబ్బరిచెట్ల వద్ద బాధితులు

వివిధ శాఖల అధికారులతో సమావేశం

ప్రజాశక్తి - అల్లవరం

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ బి.కృష్ణ మోహన్ పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్, వెల్ఫేర్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్లతో బుధవారం సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో గ్రామాల్లో బ్యాంక్ ఖాతా లేని వారిని గుర్తించి వారికి బ్యాంక్ లేదా పోస్ట్ ఆఫీసులో ఖాతా తెరిపించాలన్నారు. అనంతరం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కు అనుసంధానం చేయించి ఆ వివరాలు వెల్ఫేర్ అసిస్టెంట్స్ లాగిన్‌లో అప్డేట్ చేయాలని ఆదేశించారు. 2 రోజుల్లో 90 శాతం పురోగతి ఉండాలని, ప్రతి ఇంటిని యాప్‌లో జియో కో–ఆర్డినేట్‌లతో ఫోటో తీయాలన్నారు. విద్యార్థులకు. అపార్ కార్డులు నమోదులో సహకరించాలన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్, వెల్ఫేర్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

పల్లిపాలెం నుంచి బస్సు సర్వీసు ఏర్పాటు

ప్రజాశక్తి -సఖినేటిపల్లి

రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ ఆదేశాలతో సఖినేటిపల్లి మండలం పల్లిపాలెం నుంచి బుధవారం ఆర్‌టిసి బస్సు సర్వీసు రాకపోకలు ప్రారంభమయ్యాయి. ఇటీవల బస్సు రాకపోకలు నిలిచిపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు పడుతున్నారని స్థానికులు ఎంఎల్ఎ దష్టికి తీసుకువచ్చారు. ఎంఎల్ఎ రాజులు డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సు ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో అధికారులు బస్సు సర్వీసులు పునరుద్ధరించారు.

కార్టూ'నిజం'



పథకాలను రైతులు వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రభుత్వం రైతుల కొరకు ఏర్పాటు చేసిన పథకాలను సద్వినియోగించుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఓలేటి బోసుబాబు అన్నారు. సందిపూడిలో ఎడిఎ కాకి నాగేశ్వరరావు, మండల ఎఒ ఎస్.లక్ష్మీ లావణ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధి కారి బోసుబాబు ముఖ్య అతిథిగా పాల్గొని వ్యవసాయ శాఖకు సంబంధించిన పథకాలపై రైతులకు తగు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సంబంధించి కనీసం మద్దతు ధరను తెలియజేసి, రైతులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం సంధిపూడి, పిన పళ్ళ లో ధాన్యం రాశులను పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బోసుబాబు

డిమాండ్ల పరిష్కారానికి 104 ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి - యంత్రాంగం

కూటమి ప్రభుత్వం తమ డిమాండ్ల పరిష్కరించాలని 104 ఉద్యోగుల అన్నారు. ఈ సంద్భంగా సమస్య పరిష్కరించాలని అంబేద్కర్ విగ్రహాలకు బుధవారం వినతిపత్రాలు అందజేశారు.

రావులపాలెం : తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ మండలపరిధి ఊబలంక లో బుధవారం104 సిబ్బంది కార్యాచరణ లో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందచేసారు. ఈసందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా తమ సమస్యలు పరిష్కారం కోసం యూనియన్ ఆదేశాలు మేరకు న్యాయపోరాటం చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పి త్రిమూర్తులు, ఉపాధ్యక్షురాలు ఎల్ రాజకుమారి, ఎన్ గోపి, ఎస్.రోజా, ఎల్.రవికుమార్,ఎస్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు. **రాజోలు:** 104 ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని 104 జిల్లా సిబ్బంది డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా రాజోలు 104 ఉద్యోగులు అంబెద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మ మాట్లాడుతూ. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు పిఎఫ్, ఒఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది జి.శ్రీనివాస్, టి.ఆనంద్, జి.వాసు, ఎం. జనిత పలువురు పాల్గొన్నారు. **మామిడికుదురు:** కూటమి ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ 104 ఉద్యోగులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 104 వ్యవస్థను పిహెచ్‌ల ద్వారా నేరుగా ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. జిఒ నెం.7 వర్తింపచేయాలని. ప్రతి నెల సక్రమంగా వేతనాలు చెల్లించాలన్నారు. ఇంతవరకు యాజమాన్యం నుంచి రావలసిన పిఎఫ్, ఇఎస్ఐ, ఇంక్రిమెంట్స్ అందరికీ అందజేయాలన్నారు. జిల్లా 104 యూనియన్ ఉపాధ్యక్షులు డ్రైవర్ ఎం.జగజ్జీవనరావు, డిఇఒ సిహెచ్‌ఎస్‌వి.సత్యనారాయణ బుధవారం కార్యాచరణలో భాగంగా నగరంలో అంబేద్కర్ విగ్రహం వద్ద వినతి పత్రం అందజేశారు. తమ సమస్యలు పరిష్కరించి 104 ఉద్యోగులకు న్యాయం చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు.

ఊబలంకలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న 104 ఉద్యోగులు

వైద్య శిబిరం ప్రారంభించిన ఎజిపి విద్యా ప్రసన్న

పలువురికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలో బడుగువాని లంకలో ఉమెన్స్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ నిర్వాహకురాలు ఆలమూరు ఎజిపి విద్యా ప్రసన్న దంపతులు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించి పలువురికి వైద్య పరీక్షలు చేశారు. ఇందుకు రాజమహేంద్రవరం ఆసుపత్రి డెల్టా గౌతమి ఆర్థోపెడిక్, రమా డెంటల్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఇసిజి, బిపి, షుగర్‌కు సంబంధించి డాక్టర్ల పరీక్షలు చేసి మెరుగైన వైద్యానికి తరలిస్తామని వారు తెలిపారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ రకాల వైద్య పరీక్షలను చేయించుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈదల రమేష్ కుమార్, సర్పంచ్ దూలం వెంకటలక్ష్మి సత్తిబాబు, కూటమి నాయకులు పాలూరి గోవిందరాజు, దూలం రాంబాబు, పడాల అమ్మిరాజు, తదితరులు పాల్గొన్నారు.

భీమనపల్లిలో ముమ్మరంగా ఉపాధి పనులు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

భీమనవల్లి పంచాయతీ పరిధిలో ఉపాధి పనులు ముమ్మరంగా సాగుతు న్నాయి. 117 మంది ఉపాధి కూలీలు గ్రామంలోని పంట బోదెల్లో పూడిక తీత ప్రధాన రహదారులు వెం బడి ఉన్న పిచ్చి మొక్కల తొలగింపు చెత్త నుండి సంపద కేంద్రం వద్ద పనులు చేపట్టారు. ఉపాధి పనులను బుధవారం సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్ పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెట్టా నాగేశ్వరరావు, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ అయితాబత్తుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ రాజ్ కుమార్

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి - కాట్రేనికోన

నేటి (నవంబర్ 14) నుంచి 20వ తేదీ వరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు కాట్రేనికోన, కందికుప్ప శాఖా గ్రంథాలయ అధికారులు కె.తులసి లక్ష్మి, వి.శ్రీహరిరావులు బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 14న బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన 16న గ్రంథాలయ ఉద్యమకారులపై సభ, 17న కవి సమ్మేళనం, 18న వ్యాసరచన, క్విజ్ చిత్రలేఖనంపై పలు పోటీలు, 19న ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని మహిళా దినోత్సవం , 20 న ముగింపు సభ, విజేతలకు ప్రముఖులు, పెద్దల చేతుల మీదుగా బహుమతుల ప్రదానం ఉంటుందని వారు తెలిపారు. ఆయా గ్రామ ప్రజలు ఈ వారోత్సవాల్లో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

భవిత కేంద్రంలో రికార్డుల పరిశీలన

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

స్థానిక దేవి సెంటర్ సమీపంలో బుధవారం ఉన్న భవిత కేంద్రాన్ని సమగ్ర శిక్ష జిల్లా సమన్వయకర్త కెవివి.సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిత కేంద్రంలో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ చిన్నారుల సంఖ్య పెరిగేలా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా ఐఇఆర్‌పిలు భవిత కేంద్రంలో నిర్వహించే రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. పిల్లలు ఆక్టివిటీస్ ను పరిశీలించి మరింత శ్రద్ధ కనబరచాలన్నారు.

బండారులంకలో ఆందోళన కారులను అరెస్టు చేస్తున్న పోలీసులు

డంపింగ్ యార్డు తొలగించాలని ఆందోళన

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

బండారులంకలో డంపింగ్ యార్డును తమ ఇళ్ల మధ్య నుంచి తొలగించాలని స్థానికులు ఆందోళన చేపట్టారు.ఈ మేరకు బుధవారం చెత్త సేకరణ ట్రాక్టర్లను గ్రామస్థులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొందిన. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసులు, గ్రామస్తులకు మధ్య వాగ్వాదం జరిగింది. తమ పై నుంచి చెత్త ట్రాక్టర్లను ఎక్కించుకుని వెళ్ళండంటూ మహిళలు ఆందోళనకు దిగారు. ఇళ్ళ మధ్య చెత్త వేయద్దంటూ చెత్త ట్రాక్టర్లను అడ్డుకున్నారు. చెత్త ట్రాక్టర్లను అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గ్రామస్థులను బలవంతంగా పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీగా పోలీసులు మోహరించారు.

కాంగ్రెస్ పార్టీలో వినోద్ కుమార్ చేరిక

ప్రజాశక్తి - అంబాజీపేట

మాచ వరం గ్రామానికి చెందిన నాయకులు దొమ్మేటి వినోద్ కుమార్ జనసేన నుంచి బుధవారం డిసిసి అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చిట్టిబాబు వారిని సాదరంగా ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సత్కరించి అభినందించారు.అనంతరం వినోద్ డిసిసి అధ్యక్షులు చిట్టిబాబు ను వినోద్ శాలువాకప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగవరపు నాగరాజు, కొండేటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

దొమ్మేటిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న చిట్టిబాబు

అంబాజీపేటలో వెంకటేశ్వరరావు అభినందనలు తెలుపుతున్న టిడిపి శ్రేణులు

వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లకు అభినందనలు

ప్రజాశక్తి - అంబాజీపేట

రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్‌గా నియమితులైన శిరిగినీడి వెంకటేశ్వరరావు, శెట్టిబలిజ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు గంగాధరరావు(పెదబాబు)లను బుధవారం గంగలకుర్రు టిడిపి గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు యర్రంశెట్టి వీరభద్రరావు, కమిడి వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో కూటమి పార్టీ శ్రేణులు కలసి అభినందించారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సెల్ కార్యదర్శి అధికారపు వీర వెంకట సత్యనారాయణ, మండల రజక సంఘం అధ్య క్షులు నేదునూరి కళ్యాణ్, నేదునూరి గురు ప్రసాద్,నీటి సంఘం మాజీ డైరెక్టర్ ర్యాలీ శ్రీనివాసరావు, తరివిట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జయబాబు నియామకంపై హర్షం

కపిలేశ్వరపురం: రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గా కపిలేశ్వరపురం మండలం మాచర గ్రామానికి చెందిన గుడాల జయబాబుకు పదవి లభించడం పట్ల మండపేట నియోజకవర్గ శెట్టిబలిజ కళ్యాణ మండపం చైర్మన్, తాతపూడి గ్రామ మాజీ ఎంపీటీసీ కొప్పిశెట్టి శ్రీనివాసరావు బుధవారం హర్షం వ్యక్తం చేశారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి - మలికిపురం

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని అమలాపురం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కృష్ణ తెలిపారు. బుధవారం మండలం లక్కవరంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రుద్రరాజు గోపాలకృష్ణ రాజు ఆధ్వర్యంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కృష్ణను సన్మానించి ఘనంగా సత్కరించారు. లక్కవరం బ్రాంచ్లో పని భారం ఎక్కువగా ఉన్నందున నూతనంగా ఫీల్డ్ ఆఫీసర్ పోస్టు మంజూరు చేస్తున్నట్టు ఎజిఎం తెలిపారు.

విద్యార్థి హసన్‌ను అభినందిస్తున్న జివి.రావు

జాతీయ స్థాయి ఆటల పోటీలకు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి - రామచంద్రపురం

మోడరన్ జూనియర్ కాలేజీ విద్యార్థి షేక్ హసన్ జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా బుధవారం విద్యార్థి హసన్‌ను మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జివి.రావు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో మూడవ స్థానం సాధించిన ఉమ్మడి తూర్పుగోదావరి టీమ్ లో హసన్ ఒక ప్లేయర్ అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ తరపున నేషనల్ లెవెల్‌కి ఎంపికైన హసన్ ఈ నెల 19 నుంచి జరిగే పోటీల్లో పాల్గొంటాడని ఆయన తెలిపారు. నేషనల్ లెవెల్‌లో హసన్ అత్యుత్తమ ప్రదర్శన కనబరచాలని రావు తదితరులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ వెంకటరమణ అరెస్టు

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గ వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ కాపవరపు వెంకటరమణను పోలీసులు అరెస్టు చేశారు. సోషల్ మీడియాలో కూటమి ప్రభుత్వంపైనా, సీఎం, డిప్యూటీ సీఎంపైనా అసభ్యకర, అశ్లీల, జుగుప్సాకర, అభ్యంతరకర పోస్టులు పెట్టినందుకు కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరుపర్చగా ఈ నెల 27 వరకూ న్యాయమూర్తి రిమాండ్ విధించారని తెలిపారు.

వాహన తనిఖీల్లో నాటు సారా స్వాధీనం

ప్రజాశక్తి - రౌతులపూడి

రౌతులపూడి గ్రామం మీదుగా సారా తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో పోలీసులు మంగళవారం రాత్రి వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఒక వాహనంలో 400 లీటర్ల సారా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. సారాతోపాటు, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. సారాను రవాణా చేస్తున్న అల్లు నానాజీని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు చెప్పారు. సారా తయారు చేస్తున్న గుమ్మరేగుల గ్రామానికి చెందిన నిండుకుండల రమణ పరారీలో ఉన్నాడని, తొందర్లోనే అరెస్టు చేస్తామన్నారు.

20 లీటర్ల సారా ..

పెద్దాపురం: పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన దాడుల్లో 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని, ఒకరిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సిఐ కెవివిడి.అర్జునరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కొండపల్లి, మరలావ, తూర్పు పాకలు గ్రామాల్లో, జగ్గంపేట మండలం మల్లేశాల గ్రామంలో నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 5 వేల లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి 5 కేసులు నమోదు చేశామన్నారు. అలాగే పాత సారా కేసులలో నిందితులను మెజిస్ట్రేట్ కోర్టులో బైండోవర్ చేశామన్నారు.

1200 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఏలేశ్వరం మండలం కొండ తిమ్మాపురం గ్రామంలో సారా బట్టీలపై ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి 1200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సారా బట్టీల ధ్వంసం

యు.కొత్తపల్లి: ముమ్మిడివరపోడు గ్రామ శివారులో సారా బట్టీలను బుధవారం పోలీసులు ధ్వంసం చేశారు. ముందుస్తుగా వచ్చిన సమాచారంతో పోలీసులు వాసంశెట్టి అప్పన్న నిర్వహిస్తున్న సారా బట్టీ పై దాడి చేసినట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని, 50 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందుతుడిని కోర్టులో హాజరుపర్చామన్నారు.

హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

ప్రజాశక్తి - జగ్గంపేట

హత్య కేసులో నిందుతుడికి కోర్టు జీవిత ఖైదీ శిక్షను విధించినట్లు సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఈ కేసుకు సంబంధించిన వివరాలను సిఐ వివరించారు. 2013 ఏప్రిల్‌లో మండలంలో సీతానగరంలో వానశెట్టి సింహాచలం, నైనపు శ్రీను పక్క పక్కనే కల్లు వ్యాపారం చేస్తూ జీవనం సాగించేవారు. అయితే సింహాచలం భార్యతో శ్రీను అక్రమ సంబంధం పెట్టుకోవడంతో దీనికి సహకరించిన స్థానిక బత్తిన భవానీని, ఆమె ఇంటికి వెళ్లి కల్లుగీత కత్తితో దాడి చేయగా భవాని మృతి చెందింది. అదేరోజు రాత్రి సీతానగరంలో కళ్ళు అమ్ముతున్న శ్రీను దగ్గరికి వెళ్లి అతనిపైన కత్తిగా దాడి చేయగా శ్రీను తీవ్రంగా గాయపడ్డాడు. కాకినాడ జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో శ్రీను మృతి చెందాడు. ఈ మేరకు నమోదు చేసిన కేసుపై విచారించిన కోర్టు వానిశెట్టి సింహాచలంకు జీవిత ఖైదీ, రూ.వెయ్యి జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు.

భారీగా నకిలీ టీ పౌడర్ సీజ్

ప్రజాశక్తి- గోకవరం

31 బస్తాల్లో ఉన్న 1,250 కేజీల నకిలీ టీ పౌడర్, వాటి మెటీరియల్‌ను రంపయర్రంపాలెంలో పోలీసులు బుధవారం సీజ్ చేశారు. రంపయర్రంపాలెం వెంకటరామ రైస్ మిల్లులో నకిలీ టీ పౌడర్ తయారు చేస్తున్నారని అందిన సమాచారం మేరకు గోకవరం ఎస్ఐ పవన్ కుమార్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్, రెవెన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది ఆ ప్రదేశంలో తనిఖీలు చేపట్టారు. 31 బస్తాల్లో నకిలీ టీ పౌడర్, తయారీకి ఉపయోగించే మెటీరియల్ క్రీమ్‌కలర్ బ్యాగులు 15, బూడిద రంగు బ్యాగులు14, బట్టల సోడా 2 బ్యాగులు సీజ్ చేశారు. టీ పౌడర్ శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించామని, నకిలీదిగా తేలితే తయారీ దాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

మూడు బెల్ట్ షాపులపై దాడి

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలో అనధికారికంగా నిర్వహిస్తున్న మూడు బెల్ట్ షాపులపై ఎక్సైజ్ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. దాడుల్లో చెముడు లంకలో ఎస్.వెంకటేశ్వరరావు నిర్వహిస్తున్న బెల్ట్‌షాపుపై దాడి చేసి 18 బాటిల్స్, బడుగు వానిలంకలో బి.పెంటయ్య నిర్వహిస్తున్న బెల్ట్‌షాప్ వద్ద 8 బాటిల్స్, ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్ వద్ద వీరభద్రరావు నిర్వహిస్తున్న బెల్ట్ షాపు వద్ద నుంచి 7 బాటిల్స్ స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్టు చేశామిప ఎక్సైజ్ సిఐ ఐడి.నాగేశ్వరరావు, ఎస్ఐ పి.రాంబాబు తెలిపారు.

బెల్లం ఊట ధ్వంసం.. వ్యక్తిపై కేసు

మండపేట మండలంలోని చిన్న ద్వారపూడిలో సారా బట్టీ నిర్వహిస్తున్నట్లు సమాచారం మేరకు సిబ్బందితో బుధవారం దాడి చేసి 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామని ఎక్సైజ్ సిఐ ఐడి.నాగేశ్వరరావు తెలిపారు. సారా బట్టీ నిర్వాహకుడు కాంద్రేగుల శ్రీనివాస్‌పై కేసు నమోదు చేశామన్నారు.

మద్యం విక్రేత అరెస్ట్

ప్రజాశక్తి - రామచంద్రాపురం

పట్టణంలోని కొత్తూరు రోడ్డులో దుర్గమ్మ గుడి వద్ద మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు బుధవారం తెలిపారు. కుమ్మర వీధికి చెందిన దంతినాడ వినోద్ కుమార్ కొత్తూరు రోడ్డులో దుర్గమ్మ గుడి వద్ద మద్యం విక్రయిస్తున్నాడు. ఎక్సైజ్ అధికారులు దాడి చేసి అతని వద్ద నుంచి 18 మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ పి.శ్రీనివాస్ తెలిపారు.

నిబంధనలకు నీళ్లు..

- ఇష్టానుసారం మద్యం షాపుల ఏర్పాటు
- పట్టించుకోని ఎక్సైజ్ శాఖ

ప్రజాశక్తి - రామచంద్రపురం

మద్యం షాపులు ఇష్టాను రీతిగా ఏర్పాటుచేసి నిబంధనలకు నీళ్లు వదిలారు. ప్రజలు, పలు సంఘాల నాయకులు, సంస్థలు విజ్ఞాపనలను సైతం పక్కనపెట్టి నిర్వాహకులు మద్యం షాపులు ఏర్పాటు చేయటం పలు విమర్శలకు తావిస్తోంది. పట్టణంలోని కిషోర్ థియేటర్ వద్ద గల వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దగ్గరలో రెండు మద్యం దుకాణాలు ఏర్పాటు చేశారు. జనంతో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో రెండు షాపులు ఒకేచోట ఏర్పాటు చేయటం ఎంతవరకు సమంజసం అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ ఆలయం, మార్కెట్లను దృష్టిలో ఉంచుకుని పలువురు మహిళలు వివిధ పార్టీల నాయకులు అధికారులకు ఈ సెంటర్లో షాపులు వద్దని వినతిపత్రం ఇచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. కనీసం ఎక్సైజ్ అధికారులు దీనిపై స్పందించకపోవడంతో జిల్లా అధికారులకు ఫిర్యాదులు చేశారు. అదేవిధంగా రామచంద్రపురం బస్టాండ్ వద్ద రెండు షాపులు ఏర్పాటు చేశారు. ప్రయాణికులు, మహిళలు, విద్యార్థులు నిత్యం బస్టాండుక్కు వస్తుంటారు. బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన షాపు వల్ల మద్యంబాబులు మోటార్ సైకిళ్ళు రోడ్లపై పెట్టి మద్యం సేవిస్తుండటంతో ట్రాఫిక్ సమస్య కూడా ఏర్పడుతోంది. నిబంధన ప్రకారం బడి, గుడి, సెంటర్లకు దూరంగా మద్యం షాపులు ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే నిబంధనలను పాటించినట్లు ఎక్కడ దాఖలాలు లేవు. బస్టాండ్‌కి వెళ్లే దారిలో ఏర్పా టు చేసిన రెండవ షాపు చర్చికి దగ్గరగా ఉంది. నిబం ధనలకు విరుద్ధంగా ఉన్న మద్యం షాపులను తొల గించాలని మహిళలు, విద్యార్థులు, ప్రయాణికులు కోరుతున్నారు.

కిషోర్, అన్నపూర్ణ థియేటర్ల వద్ద ఏర్పాటుచేసిన రెండు మద్యం షాపులు

బస్టాండ్ బయట అవుట్‌గేట్ వద్ద ఏర్పాటు చేసిన మద్యం షాపు

ఫిర్యాదులపై చర్యలు చేపడతాం

మద్యం షాపులు నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్నారని పలు బస్టాండ్‌ల వద్ద, ఆలయాల వద్ద షాపులు ఏర్పాటు చేస్తున్నారని ప్రజలు, మహిళలు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని రామచంద్రపుర సిఐ పి.శ్రీనివాస్‌ను వివరణ కోరగా.. ఈ విషయంపై నిబంధనలు పాటిస్తామని, పై అధికారులకు సమాచారం అందిస్తామన్నారు. ప్రజల ఫిర్యాదులపై చర్యలు చేపడతామని 'ప్రజాశక్తి'కి తెలిపారు. మద్యం షాపుల ఏర్పాటుపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిబంధనలను పాటించేలాగా చర్యలు చేపడతామన్నారు.

మహిళా చట్టాలపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - రామచంద్రపురం

మహిళా రక్షణ చట్టాలు, బాలికల భద్రతపై హసన్ బాద హైస్కూల్లో విద్యార్థినులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు పిఎస్‌బిఎస్‌కె.సుందరి ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో ద్రాక్షారామ ఎస్ఐ ఎం.లక్ష్మణ్ పాల్గొని ప్రసంగించారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం కల్పించిన చట్టాలు వాటి ఉప యోగాలను బాలికలకు వివరిం చారు. చిన్న తనం నుంచి బాలి కలు ఎదుర్కొంటు న్న సమస్యలు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై విద్యార్థినిల వరకు వివరించారు. ఈ కార్య క్రమంలో విద్యా ర్థినులతో పాటు మహిళా పోలీసులు, ఉపా ధ్యా యులు పాల్గొన్నారు.

పేరు మార్పు

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, **కోలా శ్రీనివాసు,** S/o. **కోలా సుబ్బారావు** (Old Name) డోర్ నెంబరు: 44-15-8, నాగరాజుపేట, జగన్నాధపురం, కాకినాడ, కాకినాడ అర్బన్, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా, పిన్: 533002, అను నేను నా పాత పేరును అనగా **కోలా శ్రీనివాసు,** S/o. **కోలా సుబ్బారావు** అను పాత పేరును (Old Name) కొత్త పేరుకు (New Name) అనగా **పంతాడ శ్రీనివాసు,** S/o. **పంతాడ రామకృష్ణ** గా మార్చుకొనుచున్నాను అని తెలియచేస్తూ ఇక నుండి నా పేరు **పంతాడ శ్రీనివాసు,** S/o. **పంతాడ రామకృష్ణ** గా పరిగణించవలసినదిగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేస్తున్నాను.

పాస్‌పోర్టు పడిపోయినది

కాకినాడ జిల్లా, పెద్దాపురం పట్టణానికి చెందిన ముమ్మారెడ్డి రామకృష్ణ, తండ్రి: (లేటు) కనకయ్యకు చెందిన (డోర్ నెం. 19-1-412/సి, సుధాకాలనీ) పాస్‌పోర్టు నెం. బి0715327 గల పాస్‌పోర్టు ఈనెల 10వ తేదీన పెద్దాపురం మెయిన్‌రోడ్‌లో జిరాక్స్ షాప్ నుంచి జిరాక్స్ తీయించుకుని వచ్చుచుండగా మార్గ మధ్యలో ముమ్మారెడ్డి రామకృష్ణకి చెందిన ఒరిజినల్ పాస్‌పోర్టు పడిపోయినది. కావున దొరికినవారు ఈక్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

ముమ్మారెడ్డి రామకృష్ణ
తండ్రి: (లేటు) కనకయ్య
డోర్ నెం. 19-1-412/సి, సుధాకాలనీ
పెద్దాపురం, సెల్: 86883 97834

లింక్ దస్తావేజు పోయినది

కాంద్రేగుల రాధాకృష్ణ, S/o. ధర్మరాజు, డో.నెం. 79-1-3, రామాలయం దగ్గర, జె.ఎన్.రోడ్డు, రాజమండ్రి, తూ॥గో॥జిల్లాలో నివసిస్తున్న నా యొక్క **ఒరిజినల్ లింక్ దస్తావేజు నెం. 702/1967, Dt. 06-03-1967 రాజమండ్రి** సబ్ రిజిస్ట్రర్ ఆఫీస్‌లో రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ లింక్ దస్తావేజు ది. 02-11-2024వ తేదీన నా ఇంటి నుండి రాజమండ్రి దేవీచౌక్ సెంటర్ నందు జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా రాజమండ్రి దేవీచౌక్ వద్ద పడిపోయినది. ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కి తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

కాంద్రేగుల రాధాకృష్ణ
డో.నెం. 79-1-3, మల్లిఖార్జున నగర్,
జె.ఎన్.రోడ్డు, రాజమండ్రి, తూ॥గో॥జిల్లా
సెల్: 94905 99603

పాస్‌పోర్ట్ పడిపోయినది

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం మండలం, కొమరగిరిపట్నం గ్రామానికి చెందిన కొండేపూడి రవికుమార్, S/o. సత్యనారాయణకు చెందిన పాస్‌పోర్ట్ పడిపోయినది. పాస్‌పోర్ట్ నెంబర్ **B 8145729.** ది. 22-10-2024 తేదీన ఇంటి వద్ద నుండి అమలాపురం పాస్ పోర్ట్ తీసుకొని జిరాక్స్ నిమిత్తం వెళ్ళుతుండగా మార్గం మధ్యలో పడిపోయినది. దొరికిన వారు క్రింది అడ్రస్ అందజేయగలరు.

కొండేపూడి రవికుమార్
S/o. సత్యనారాయణ
డో.నెం. 3-220, అంబేద్కర్ నగర్,
కొమరగిరిపట్నం, అల్లవరం మండలం
సెల్: 7989888836

ఎంఎల్‌సి ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ సమావేశం

ప్రజాశక్తి - అమలాపురం

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు శాంతియుత వాతావరణంలో పారదర్శకంగా సజావుగా నిర్వహించడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ కోరారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు జిల్లా స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి టీచర్ ఓటర్లు, ఎన్నికల షెడ్యూలు, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, పోలింగ్ కేంద్రాలలో వసతులు కల్పన వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 11న టీచర్ ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ అయిందన్నారు. నామినేషన్లు స్వీకరణకు చివరి తేదీ ఈ నెల 18 సోమవారంగా నిర్ణయించారన్నారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ఈ నెల 19న మంగళవారం ఉంటుందన్నారు. అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరణకు చివరి తేదీ నవంబర్ 21 మంగళవారంగా నిర్ణయించారన్నారు. డిసెంబర్ 5వ తేదీ గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారని ఆయన స్పష్టం చేశారు. తదుపరి డిసెంబర్ 9వ తేదీ సోమవారం ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. ఈ ఎన్నికల ప్రక్రియ డిసెంబర్ 12 మంగళవారంతో ముగియనున్నదన్నారు. ఈ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ఒక్కొక్క మండలంలో ఒక్కొక్క పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 3,209 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని, వీరిలో పురుషులు 2,125 మంది కాగా, మహిళలు 1,084 మంది ఉన్నారని ఆయన తెలిపారు. ఈ పోలింగ్ కేంద్రాలు నిర్వహణకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపవచ్చునని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ ఆఫీసర్ ఇంచార్జ్ వి.మదన్మోహన్రావు రాజకీయ పార్టీల ప్రతినిధులు బిజెపి తరపున దూరి రాజేష్, టిడిపి తరపున అల్లాడి స్వామి నాయుడు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున వడ్డీ నాగేశ్వరరావు, బహుజన సమాజ్ పార్టీ తరపున భవాని, సెక్షన్ సూపరింటెండెంట్ మురళీకష్ణ, ఉప తహశీల్దార్ శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

200 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలంలోని వెలువలపల్లి గ్రామంలో స్వచ్ఛంద సేవకుడు అందే గణపతి (గనీభాయ్) ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపులో 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఎందరికో సహాయ సహకారాలు అందిస్తూ గణపతి(గనీభాయ్) పలువురి మన్ననలు పొందుతున్నారు. ఆయన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపునకు వృద్ధులు, మహిళలు హాజరై పలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. బిపి, షుగర్, ఇసిజి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. పలు విభాగాలకు చెందిన వైద్య నిపుణులు వీరికి పరీక్షలు నిర్వహించి గనీభాయ్ ఆధ్వర్యంలో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వైద్య సేవలను పరిశీలిస్తున్న గనీభాయ్

కూల్ డ్రింక్ ఫ్యాక్టరీని సందర్శించిన విద్యార్థులు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఇండస్ట్రియల్ టూర్ లో భాగంగా మోడరన్ డిగ్రీ కాలేజీ విద్యార్థులు తూర్పుగోదావరి జిల్లా లోని వేమగిరి లోగల కో కో కోలా కూల్ డ్రింక్ ఫ్యాక్టరీని సోమవారం సందర్శించారని కరస్పాండెంట్ జివి.రావు తెలిపారు. ఈ సందర్భంగా మోడరన్ అధినేత లయన్ జివి.రావు మాట్లాడుతూ పరిశీలన సామర్థ్యం పెంపుదలకు, విద్యార్థుల్లో అత్యుత్తమ వ్యాపార నైపుణ్యాల పెంపుదలకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడరన్ డిగ్రీ కాలేజీ అకాడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరి, కామర్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు జి. మాణిక్యం, వి.రామకృష్ణ, బికాం డిగ్రీ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్యాధికారులను సన్మానిస్తున్న మండల పిఎంపిల అసోసియేషన్

మెరుగైన వైద్య సేవలందించేందుకు కృషి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

ప్రజాసేవలో అందరం కలిసికట్టుగా పనిచేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని కపిలేశ్వరపురం సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమార్ అన్నారు. బుధవారం పడమర ఖండ్రిక త్రయంబకేశ్వర స్వామి క్షేత్రం వద్ద రాజు న్యూరో మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన, వైద్య విజ్ఞాన అవగాహనా సదస్సు నిర్వహించారు. పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా కపిలేశ్వరపురం మండల శాఖ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు గంగుమళ్ళ రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ బలబద్రపు వెంకటరాజు గ్రామీణ ప్రాంతాల్లో శీతాకాలంలో వచ్చే మెదడుకు సంబంధించిన వ్యాధులపై అవగాహన కల్పించారు. అలాగే డాక్టర్ బలబద్రపు రఘువీర్ జీర్ణకోశవ్యాధులపై, డాక్టర్ ఎన్.వినోద్‌కుమార్ గుండెకి సంబంధించిన వ్యాధులపై అవగాహన కల్పించారు. డాక్టర్ రాజకుమార్ ఈ మధ్యకాలంలో వచ్చే వైరల్ ఫీవర్ పై అవగాహన కల్పిస్తూ అంతా కలిసికట్టుగా పనిచేస్తూ వైద్య సేవలు అందించాలని కోరారు. అనంతరం పలువురు సీనియర్ వైద్యాధికారులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, కోన సత్యనారాయణ, సూరంపూడి వీరభద్రరావు, ట్రెజరర్ మట్టా వీరబాబు, మండల సభ్యులు పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్' అమలులో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి - అల్లవరం

సూపర్ సిక్స్ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైందని అమలాపురం మాజీ ఎంపి చింతా అనురాధ విమర్శించారు. ఆమె బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2024-25 బడ్జెట్ అంకెల గారడీ, మోసాల మాయగా ఉందని విమర్శించారు. పేరుకే ఇది పూర్తి స్థాయి బడ్జెట్ అని, చివరి నాలుగు నెలల కాలానికి మాత్రమే వర్తిస్తుంది కాబట్టి ప్రభుత్వం గొప్పగా కేటాయింపులను చెప్పుకున్నా, ఆచరణలో అమలు సాధ్యం కానివన్నారు. సిఎం చంద్రబాబు ఉట్టి మాటలకు ఇది మరో నిదర్శనం అని అన్నారు. రైతుల పెట్టుబడి సాయం హామీపై కేంద్రం ఇచ్చే రూ.6వేలతో కలిపి ఇస్తామని చెప్పిన చంద్రబాబు మాట మార్చారని అన్నారు. మహాశక్తి పేరుతో 19-59 ఏళ్ల మహిళలకు ప్రతి నెల రూ.1,500 ఇస్తామన్న హామీని తుంగలో తొక్కారన్నారు. తల్లికి వందనం'లో కోతలు పెట్టడమే కాకుండా, బడ్జెట్లో నిరుద్యోగ భతి రూ.3వేల ఊసెత్త లేదని, ఉచిత బస్సు ప్రస్తావనే లేదని, ఇంక 20 లక్షల ఉద్యోగాలు ఎక్కడ నుండి ఇస్తారని ప్రజలు మండి పడుతున్నట్లు మాజీ ఎంపీ చింతా అనురాధ దుయ్యబట్టారు.

ఆధార్ కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని ఎంపిడిఒ నందమూరి శ్రీనివాస్ బుధవారం పరిశీలించారు. మండలంలో 1529 మంది విద్యార్థులకు అపార్ ఐడి అవ్వాల్సి ఉందని ఆధార్ కార్డు లో మార్పులు, చేర్పులు ఉండడంతో వాటిని సవరించడానికి ఈ కేంద్రాలు ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా ఎంపిడిఒ చెప్పారు. ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ ఆంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

' ఆత్మీయ సమ్మేళనం' విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి- ఉప్పలగుప్తం

రాజమహేంద్రవరం ఆనం కళా కేంద్రంలో ఈ నెల 21వ తేదీన నిర్వహిస్తున్న మాదిగల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం భీమనపల్లి పంచాయతీ బట్టుపాలెంలో ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు సత్తాల దుర్గారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని పెద్ద ఎత్తున మాదిగలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. అనంతరం మాదిగల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు పలివెల రాంబాబు, పలివెల రాజబాబు, లంక సత్తిబాబు, కొల్లి కృష్ణ, ఉందుర్తి సంజీవ్, జొన్నాడ సత్యనారాయణ, లంక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యూపిజి,1.మాదిగల ఆత్మీయ సమ్మేళనం గోడ పత్రిక ఆవిష్కరిస్తున్న నాయకులు

భూపతి రాజుతో గోడి, గోడిలంక గ్రామాల ప్రజలు

ఆరోగ్యవంతమైన గ్రామాలతోనే దేశాభివృద్ధి : భూపతిరాజు

ప్రజాశక్తి - అల్లవరం

గ్రామాలు ఆరోగ్యవంతంగా ఉంటే దేశం అభివృద్ధి చెందుతుందని ఎడాప్టడ్ ఎ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ ఐఎన్‌సి అమెరికా సంస్థ స్థాపించానని వ్యవస్థాపకులు, ఛైర్మన్ డాక్టర్ పెండేటి భూపతి రాజు అన్నారు. గ్రామాలను ఆరోగ్యవంతంగా సురక్షితంగా ఉంచుకోవాలని ఉద్దేశంతో ఎడాప్టడ్ ఎ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ స్థాపించామన్నారు. గొడిలంక సర్పంచ్ లక్ష్మీపతి రాజు ఆధ్వర్యంలో బైర్రాజు ఫౌండేషన్ లో జరిగిన కార్యక్రమంలో భూపతిరాజు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో 2021 నుంచి ఇప్పటివరకు 25 గ్రామాలను దత్తత తీసుకుని గ్రామాలలో మంచినీరు, వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య గ్రామాలుగా తీర్చిదిద్దుతున్నమన్నారు. అల్లవరం మండలంలో గోడి, గోడిలంక, కొమరగిరిపట్నం గ్రామాలను దత్తత తీసుకుంటున్నామన్నారు. గ్రామాల దత్తత సందర్భంగా విచ్చేసిన భూపతి రాజును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు, గోడి సర్పంచ్ తోట శ్రీదేవి, ఎంపిటిసి సభ్యురాలు కాండ్రేగుల వాణి అచ్యుతం, దాట్ల గోపిరాజు, తోట నరసింహారావు, వేగిరాజు శ్రీను రాజు, రామంగారి సూరిబాబురాజు, సుర్పరాజు రంగ రాజు , కడలి రామసత్యనారాయణ, మంగం నాగేశ్వరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌ను కలిసిన ఎంఎల్‌ఎ దాట్ల

ప్రజాశక్తి-ముమ్మిడివరం

రాష్ట్ర అసెంబ్లీ విప్‌గా ఎన్ని కైన ముమ్మిడివరం ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు మంత్రి లోకేష్ ను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలి పారు. అసెంబ్లీ సమా వేశాల విరామ సమయంలో రాష్ట్ర విద్య, ఐటి మరియు ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ ను బుధవారం మంత్రి ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనను విప్‌గా నియమించి నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం లోకేష్‌కు దుశ్శాలువా కప్పి, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ వనమాడి వెంకటేశ్వర రావు(కొండ బాబు) తదితరులు పాల్గొన్నారు.

పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎంఎల్‌ఎ దాట్ల

కాలనీలో ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి - ఆలమూరు

చొప్పెల్ల ఇందిరాకాలనీలో సిసి రోడ్డుతో డ్రెయిన్ నిర్మాణానికి అనువుగా ఆక్రమణలు జెసిబి సాయంతో తొలగిస్తున్నట్లు సర్పంచ్ దంగేటి చంద్రకళ, బాపనయ్య, కార్యదర్శి ఎం.విజయరెడ్డి అన్నారు. బుధవారం జరుగుతున్న పనులను పరిశీలించి వివరాలు వెల్లడించారు. గత నెలలో స్థానిక ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు శంకుస్థాపన చేసిన ఈ రహదారికి ఎన్‌ఆర్ఇజిఎస్ నిధులు రూ.20లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధులతో సుమారు 180 మీటర్ల పొడవు గల సిసి రోడ్డు, డ్రెయిన్ నిర్మా ణం చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఇవి పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ వ్యవస్థ ఆధ్వర్యంలో నిర్మాణ పరిశీలనలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కమిషనర్

పన్నుల వసూళ్ల వేగవంతానికి చర్యలు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నగర పంచాయతీకి ఆదాయ వనరులైన ప్రాపర్టీ టాక్స్, వాటర్ టాక్స్ మరియు ఖాళీ స్థలాల పై పన్నులను సకాలంలో వేగవంతం వసూళ్లు చేసే విధంగా చర్యలు చేపట్టాలని నగర పంచాయతీ కమిషనర్ రవివర్మ సూచించారు. కమిషనర్ ఛాంబర్ నందు బుధవారం వార్డు సచివాలయం అడ్మిన్‌లు, సెక్రెటరీ లతో పన్నుల వసూళ్ల పై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల పన్నులను మార్చి 31 లోపు శత శాతం వసూళ్లు చేయడమే కాకుండా, ఆధార్ జియో ట్యాగింగ్ సర్వే ను పూర్తి చేసి నగర పంచాయతీని జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిపే విధంగా కృషి చేయాలని దిశ నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ భాస్కరరావుతో పాటు అడ్మిన్‌లు, సెక్రెటరీ లు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింట్, తూర్పు గోదావరి జిల్లా, నిడదవోలు మండలం, తాడిమళ్ళ గ్రామ కాపురస్తులు కీ॥శే॥ పెనుగొండ రామారావు గారి కుమారుడు పెనుగొండ వెంకటేశ్వరరావు గారు నాకు యిచ్చిన సంజాయిషీ ప్రకారం తెలియజేయునది ఏమనగా
నా క్లయింట్ ది.23.10.2024వ తేదీన, తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, గౌతమీ లైబ్రరీ వీధి, విజయలక్ష్మీ రెసిడెన్సీ 4వ ఫ్లోర్, ఫ్లాట్ నెం.404 కాపురస్తులు అద్దేపల్లి చిన వెంకట్రాజు గారి కుమారుడు అద్దేపల్లి సత్యవంత్ గారి నుండి ఈ దిగువ షెడ్యూల్ దాఖలు ఆస్తిని కొనుగోలు చేసి క్రియ అగ్రిమెంట్ వ్రాయించుకొని ఉన్నారు. కాబట్టి ఈ షెడ్యూలు ఆస్తిపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు గానీ క్లెయిములు గానీ వున్న యెడల నా క్లయింట్‌కు గానీ, నాకు గానీ ఈ తేదీ నుండి వారము రోజులలోగా లిఖిత పూర్వకముగా తెలియజేయవలెను. ఏవిధమైన అభ్యంతరములు రానియెడల నా క్లయింట్, సత్యవంత్ గారి నుండి షెడ్యూల్ ఆస్తికి రిజిస్టర్ క్రయ దస్తావేజు చేయించుకోగలరనియు, గడువు దాటిన తదుపరి వచ్చే క్లెయిమ్‌లకు, అభ్యంతరములకు నా క్లయింట్ బాధ్యత వహించబోరని ఈ ప్రకటన మూలముగా తెలియజేయడమైనది.
షెడ్యూల్: తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం జిల్లా రిజిస్ట్రార్ వారి ఆఫీసులో చేరిన రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాలోని, రాజమహేంద్రవరం పట్టణం తాలూకు, ఆలపాటి వారి వీధి, డోర్ నెం. 29-5-6/2రు గల డాబా యిల్లు అందలి స్థలం 96.1/2 చ॥గ॥లు మూడు ప్రతులుగా ఉండి ఉన్న ఆస్తికి కొలతలు, **హద్దులు:**
1వ ప్రతి: చ॥గ॥ 65.1/2 లులో గల డాబా యింటికి హద్దులు:
తూర్పు: పెనుగొండ సూర్యకుమారి గారి షాపులు: అ॥ 45.5 లు, **దక్షిణం:** నా తాలూకా ఆస్తి: అ॥ 13.4 లు, **పడమర:** పెనుగొండ రామకృష్ణ గారి జాయింట్ గోడ : అ॥ 45.5 లు, **ఉత్తరం:** రాజవీధి మరియు పెనుగొండ సూర్యకుమారి గారి షాపులు : అ॥ 12.9 లు
2వ ప్రతి: చ॥గ॥ 20.1/2లుకు హద్దులు:
తూర్పు: 3వ ప్రతి కొంత, పి.సూర్యకుమారి గారి షాపు : అ॥ 33.9 లు, **దక్షిణం:** పి.సూర్యకుమారి గారి దారి మార్గం : అ॥ 4 లు, **పడమర:** 1వ ప్రతి యిల్లు : అ॥ 33.9 లు, **ఉత్తరం:** పెనుగొండ సూర్యకుమారి గారి షాపులు : అ॥ 4 లు.
3వ ప్రతి: చ॥గ॥ 10.1/2లుకు హద్దులు:
తూర్పు: వీధి : అ॥ 8.9 లు, **దక్షిణం:** పి.సూర్యకుమారి గార్కి మాకు గల ఆస్తి : అ॥ 10.9 లు, **పడమర:** 2వ ప్రతి యిల్లు : అ॥ 8.9 లు, **ఉత్తరం:** పెనుగొండ సూర్యకుమారి గారి షాపులు : అ॥ 11 లు.
4వ ప్రతి: చ॥గ॥ 33.22 లులో గల రేకుల షెడ్డుకు హద్దులు:
తూర్పు: 4వ ప్రతి కొంత, పి.సూర్యకుమారి గారి ఆస్తి కొంత : అ॥ 26.0 లు, **దక్షిణం:** వి.ఎల్.ఎన్.వెంకట్రామయ్య గారి తాలూకా స్థలం : అ॥ 10.0 లు, **పడమర:** పి.రామకృష్ణ గారి ఆస్తి : అ॥ 26.0 లు, **ఉత్తరం:** నా తాలూకా ఆస్తి మరియు దారిమార్గం : అ॥ 13.0 లు
యీ హద్దుల మధ్య చ॥గ॥ 33.22 లు స్థలం.
5వ ప్రతి: చ॥గ॥ 5.83 లులో గల డాబా యింటికి హద్దులు:
తూర్పు: రోడ్డు (పి.సూర్యకుమారి గార్కి మాకు గల ఉమ్మడి దారి మార్గం) అ॥ 3.6 లు, **దక్షిణం:** పి.సూర్యకుమారి గార్కి మాకు గల ఉమ్మడి ఆస్తి: అ॥ 15.0 లు, **పడమర:** 4వ ప్రతి : అ॥ 3.6 లు, **ఉత్తరం:** నా తాలూకా ఆస్తి కొంత : అ॥ 15.0 లు
యీ హద్దుల మధ్య చ॥గ॥ 5.83 లు స్థలం.

నిడదవోలు
09-11-2024

ఎస్.వి.వి.సూర్యనారాయణ
అడ్వకేట్, B.Sc, BL
ఉనకరమిల్లి, నిడదవోలు మండలం
సెల్: 94409 33563

జనరల్ నోటీసు

మహారాజశ్రీ రాజమహేంద్రవరం 8వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు
జి.డబ్ల్యూ.ఓ.పి. నెం. 62 / 2024
బిట్వీన్:
నీలి అలియాస్ మద్దా రోజా భారతి ...పిటీషనర్
ఎదిరి
నిల్ ...రెస్పాండెంట్
మా క్లయింట్ అయిన రోజా భారతి, భర్త. లేటు విజయతేజ, నివాస డోర్.నెం.4-123/3, దవళేశ్వరం, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా, వారి నుండి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది. మాక్లయింట్ పై కోర్టువారి ఎదుట మైనరు అయిన ఆమె కూతురు ఆమె కలసి ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని అమ్ముకొనుటకు వేరొకరికి అగ్రిమెంటు వ్రాసి మైనరు ఆస్తిని అమ్ముకొనుటకు ఖరారుపడి శ్రీ కోర్టువారి ఎదుట పర్మిషన్ కొరకు పిటీషన్ దాఖలుచేసియున్నారు. శ్రీ కోర్టువారు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియపరచమని ది.22-11-2024కు వాయిదావేసియున్నారు.ఈ ఆస్తిమీద ఏమైనా ఆక్షేపణలు వుంటే వాయిదా రోజు **ఉ॥గం॥10-30ని॥**లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచగలరు. ఈ జనరల్ నోటీసు ద్వారా తెలియచేయటమైనది.లేనిచో శ్రీ కోర్టువారు పరోక్షమున తీర్మానించబడును.
షెడ్యూలు:తూర్పుగోదావరి జిల్లా, పిడింగొయ్య సబ్.రి॥, పిడింగొయ్య గ్రామ పంచాయితీ ఆర్.యస్.నెం.580/2లో య. 1-21ట్లు, య.0-47ట్లు భూమి మరియు ఆర్.యస్.నెం. 570/2లో య.2-28ట్లు వెరసి 2-75సెంట్లులో ప్లాటు నెం. 10లో 350గ॥లలో G+1 ఇంటికి **హద్దులు.తూర్పు:** ప్లాట్ నెం.11స్థలం,అ.60లు, **దక్షిణం:**ప్లాటు నెం.14 స్థలం, అ. 52.5 లు, **పడమర:** ప్లాటు నెం.9 స్థలం, అ.60లు, **ఉత్తరం:** ప్లాటు నెం.33 స్థలం, అ.52.5లు. ఈ హద్దుల మధ్య చ.గ.175 ల లోని పై అంతస్తు ఇల్లు. **వాయిదా తేది: 22-11-2024**

యన్. మహేశ్వరరావు
పిటీషనరు తరపు న్యాయవాది, గుంటూరు. సెల్ : 9963392377

జనరల్ నోటీసు

మహారాజశ్రీ రాజమహేంద్రవరం 8వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు
జి.డబ్ల్యూ.ఓ.పి. నెం. 61 / 2024
బిట్వీన్:
ఆవుల పద్మజ ...పిటీషనర్
ఎదిరి
నిల్ ...రెస్పాండెంట్
మా క్లయింట్ అయిన ఆవుల పద్మజ, భర్త. నీలి చలపతిరావు, నివాస డోర్.నెం.4-123/3, దవళేశ్వరం, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా, వారి నుండి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది. మాక్లయింట్ ఆవుల పద్మజగారు శ్రీ కోర్టువారి ఎదుట పై నెంబరు ఓ.పి.ని దాఖలుచేసిన దరిమిలా శ్రీ కోర్టువారు దిగువ షెడ్యూలు ఆస్తిని అనగా మైనరు ఆస్తిని ఆమె ఖర్చుల నిమిత్తం అమ్ముకొనుటకు పిటీషన్ దాఖలుచేసి నందున శ్రీ కోర్టు వారు ఏమైనా అభ్యంతరములు ఉంటే తెలియపరచమని ది. 22-11-2024కు వాయిదావేసియున్నారు. పిటీషనర్ వేరొకరికి అగ్రిమెంట్ వ్రాసి అమ్ముకొనుచున్నది. ఈ ఆస్తిమీద ఏమైనా ఆక్షేపణలు వుంటే వాయిదా రోజు **ఉ॥గం॥10-30ని॥**లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచగలరు. ఈ జనరల్ నోటీసు ద్వారా తెలియచేయటమైనది.లేనిచో శ్రీ కోర్టువారు పరోక్షమున తీర్మానించబడును.
షెడ్యూలు:తూర్పుగోదావరి జిల్లా, పిడింగొయ్య సబ్.రి॥, పిడింగొయ్య గ్రామ పంచాయితీ ఆర్.యస్.నెం.580/2లో య. 1-21ట్లు, య.0-47ట్లు భూమి మరియు ఆర్.యస్.నెం. 570/2లో య.2-28ట్లు వెరసి 2-75సెంట్లులో ప్లాటు నెం. 10లో 350గ॥లలో G+1 ఇంటికి **హద్దులు.తూర్పు:** ప్లాట్ నెం.11స్థలం,అ.60లు, **దక్షిణం:**ప్లాటు నెం.14 స్థలం, అ. 52.5 లు, **పడమర:** ప్లాటు నెం.9 స్థలం, అ.60లు, **ఉత్తరం:** ప్లాటు నెం.33 స్థలం, అ.52.5లు. ఈ హద్దుల మధ్య చ.గ.175 లులో ఇల్లు. **వాయిదా తేది: 22-11-2024**

యన్. మహేశ్వరరావు
పిటీషనరు తరపు న్యాయవాది, గుంటూరు. సెల్ : 9963392377